# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

| సంచిక : 386 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 16-3 -2025 | వెల : .రూ. 5.00 |
|---|---|---|---|---|---|



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
& **చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.




## రెండో సారి మళ్లీ
# నేనే సీఎం

### చేసిన అభివృద్ధి పనులే గెలిపిస్తాయి

- జర్నలిజం ముసుగులో విషసంస్కృతి
- సమాజానికి చీడపురుగుల తయారయ్యారు
- ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా?
- వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుంది
- ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకుంటున్నాం
- మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రెండో సారి కూడా తానే ముఖ్యమంత్రి అవుతానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనమండలి వాయిదా అనంతరం ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. 'మొదటి సారి భారాసపై వ్యతిరేకతతో ఓటు వేశారు. రెండో సారి మా మీద నమ్మకంతో ప్రజలు ఓటేస్తారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తా. ఇచ్చిన ప్రతి హామీ అమలుచేసి ప్రజల వద్దకు వెళతాం. -మిగతా 2 లో



## తరచూ రాహుల్ వియత్నాం పర్యటన


- ఆ దేశంపై ఎందుకంత ప్రేమో
- విమర్శలు గుప్పించిన బీజెపీ

**న్యూఢిల్లీ, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను లక్ష్యంగా చేసుకుని భాజపా మరోసారి విమర్శలు గుప్పించింది. కొంతకాలంగా ఆయన తరచూ వియత్నాం వెళ్తున్నారని.. ఒక్కసారిగా ఆ దేశం పట్ల అంత అనురాగం ఎందుకు కలిగిందని ప్రశ్నించింది. సొంత నియోజకవర్గంలో కన్నా వియత్నాంలోనే ఆయన -మిగతా 2 లో

## 214 మంది పాక్ సైనికులు హతం

### 48 గంటల గడువు ముగిసిన స్పందించలే..

- పాక్ జైల్లో నుంచి తమ వారిని విడుదల చేయాలని హెచ్చరించాం..
- బలూచ్ ఆర్మీ కీలక ప్రకటన..



**హైదరాబాద్మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పాకిస్థాన్ జైళ్లలోని తమ నాయకులను విడిపించుకోవడానికి బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) జాఫర్ ఎక్స్ ప్రెస్ రైలును హైజాక్ చేసిన విషయం తెలిసిందే. ఈ హైజాక్ తో పాకిస్థాన్ ఆర్మీ స్పందించి స్పెషల్ ఆపరేషన్ చేపట్టింది. మిలిటెంట్ల చెరలో ఉన్న ప్రయాణికులను విడిపించేందుకు బలగాలను రంగంలోకి దింపింది. దాదాపు రెండు రోజుల పాటు -మిగతా 2 లో

## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

- జాకీ పెట్టిలేసినా బీఆర్ఎస్ లేవదు
- బండిసంజయ్



**కరీంనగర్,మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్రంలో పాలన అదుపు తప్పిదని.. కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. బీజేపీ నేత రాజాసింగ్ కామెంట్స్‌పై బండి సంజయ్ స్పందించారు. బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీల మధ్య రహస్య సమావేశాలు జరిగి ఉండవచ్చని చెప్పారు. రాజాసింగ్ చేసిన కామెంట్లను తాను చూడలేదని బండి సంజయ్ అన్నారు. శనివారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించారు. ఈ సందర్భంగా -మిగతా 2 లో




## 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్

### మరో ముందడుగు చర్య దిశగా ట్రంప్?

**వాషింగ్టన్, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉద్యోగాల కోతలు, దేశాలపై సుంకాలతో దూకుడు పాలన సాగిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరో కీలక నిర్ణయానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది. పదుల కొద్దీ దేశాలపై ట్రావెల్ బ్యాన్ విధించే అంశాన్ని ట్రంప్ సర్కారు పరిశీలిస్తున్నారని సమాచారం. -మిగతా 2 లో

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు
# అన్యాయం

- ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు
- పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును రేవంత్ రెడ్డి కోరుకున్నారు
- అందుకే అసెంబ్లీలో రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించాం
- అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్



**హైదరాబాద్,మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు నాటి నుంచి నేటి వరకు అన్యాయమే జరిగిందని, ఇప్పుడు జరుగుతుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అసెంబ్లీలో పచ్చి అబద్ధాలు మాట్లాడారని హరీష్‌రావు ధ్వజమెత్తారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయానికి కారణం కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల 299 టీఎంసీల నీటి పంపకాలు చేశారని -మిగతా 2 లో



## భానుడు భగభగలు

- రోజురోజుకూ మండిపోతున్న ఎండలు
- పలు జిల్లాల్లో 41 డిగ్రీల ఉష్ణోగ్రలు నమోదు

**హైదరాబాద్**
తెలుగు రాష్ట్రాల్లో రోజురోజుకూ ఎండలు మండిపోతున్నాయి. భానుడు భగభగలతో పలు జిల్లాల్లో ఉష్ణోగ్రలు 41 డిగ్రీలు దాటుతున్నాయి. ఇవాళ, రేపు అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు హైదరాబాద్, అమరావతి వాతావరణ కేంద్రాలు కీలక ప్రకటన విడుదల చేశాయి. ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని.. బయటకు వెళ్లేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అమరావతి -మిగతా 2 లో

## 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

- కడపలో మహానాడులో మహిళలే కీలకం
- తణుకు సభలో పార్టీ శ్రేణులకు బాబు సూచన



**భీమవరం, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ప్రతి కార్యకర్త 2029 ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాలని టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. తాను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలతో సమావేశం అవుతున్నానని, అలాగే ప్రతి ఎమ్మెల్యే కూడా వారిని కలవాలని ఆదేశించారు. తణుకు నూలి గ్రౌండ్స్‌లో నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమీక్షా సమావేశంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. -మిగతా 2 లో

# రెండోసారి మళ్లీ నేనే సీఎం

(మొదటి తరువాయి)

సంక్షేమ పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు అని అన్నారు. నేను పనిని నమ్ముకొని ముందుకు వెళ్తున్నా. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచర్ నాకు ముఖ్యం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ జరిగింది. కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ధి చేకూరుస్తాం. వారంతా ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు మాకే వేస్తారు. గతంలో నేను చెప్పింది జరిగింది.. భవిష్యత్‌లోనూ నేను చెప్పిందే జరుగుతుంది. రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తాం. వచ్చే ఆర్థిక సంవత్సరంలోపు వందశాతం బకాయిలు చెల్లిస్తాం. ఆదాయాన్ని పెంచి..పేదలకు పంచడమే మా విధానం' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చ్చిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల వద్దకు వెళతానని ఆయన శాసనమండలిలో మీడియాతో ముచ్చటించిన సందర్భంలో అన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని రేవంత్ చెప్పారు. . తాను పనిని నమ్ముకుని ముందుకు వెళుతున్నానని, సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లని సీఎం రేవంత్ అన్నారు. ఇప్పుడు ప్రజలు తనను నమ్మి మళ్లీ గెలిపిస్తారని రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణలో కోటి మంది మహిళలకు కచ్చితంగా లబ్ధి చేకూరుస్తానని సీఎం హామీ ఇచ్చారు. మహిళలు ఇప్పుడు మాట్లాడకపోయినా ఓటు తమకే వేస్తారని సీఎం నమ్మకంగా చెప్పారు. గతంలో తాను చెప్పిందే జరిగిందని, భవిష్యత్?లో కూడా తాను చెప్పిందే జరుగుతుందని రేవంత్ చెప్పారు. జనాభా లెక్కలపై కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ అంచనాలు అడిగిందని, 2027లో జనాభా లెక్కలు నోటిఫై చేస్తారని అంటున్నారని సీఎం రేవంత్ తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తొలిసారి బీఆర్ఎస్‌పై వ్యతిరేకతతో ప్రజలు తమకు ఓటేసినా, రెండోసారి తమపై ప్రేమతో ఓటు వేస్తారని సీఎం రేవంత్ చెప్పడం గమనార్హం. తెలంగాణలో ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వ్యక్తులు జర్నలిస్టులు ఎలా అవుతారని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి. ప్రభుత్వం గుర్తించిన పత్రికలు, మీడియా సంస్థలు, అక్కడ పని చేసే ప్రతినిధులు జర్నలిస్టులా లేకా కుటుంబాలపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడే వాళ్లు జర్నలిస్టులా అని ప్రశ్నించారు. వాళ్ల కామెంట్స్ చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి ఊరుకొని ఉంటున్నామని అన్నారు. లేకుంటే పరిస్థితి ఇంకోలా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. గతంలో ఛానల్స్ ఏదో సెటైరిక్ స్టోరీలు వేస్తే వాటిని ఆ ఛానల్స్‌ను కేసీఆర్ ఏడాది పాటు బ్యాన్ చేశారని గుర్తు చేశారు. అలాంటిది తాము ఎవర్నీ ఏమి అనడం లేదని తెలిపారు. కానీ జర్నలిజం ముసుగులో కొందరు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని వాటిని చూస్తుంటే రక్తం మరిగిపోతుందని అన్నారు. అసలు జర్నలిస్టులు అంటే ఎవరని... వారిని అలా గుర్తింపు ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. జర్నలిస్టు ముసుగులో చేసే కామెంట్స్‌పై అందరూ స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. దీనికి కొన్ని రెగ్యులరేషన్స్ తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ఇదో విష సంస్కృతిలా మారిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్టు కామెంట్స్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే చాలా బాధ కలుగుతుందన్నారు రేవంత్. అందుకే దీనిపై అందరూ బాధ్యతగా స్పందించాలని సూచించారు. అవసరమైతే చట్టం తీసుకొచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. జర్నలిస్టు సంఘాలతో మాట్లాడాలని సూచించారు. జర్నలిజం ముసుగులో కొందరు చేసే వ్యక్తిగత కామెంట్స్‌ను చూస్తుంటే తనతోపాటు చాలా మంది బాధపడుతున్నారని అన్నారు రేవంత్. ఇదే విషయం ప్రజలకు పార్టీ కార్యర్తలకు తెలిస్తే బట్టలూడదీ రోడ్డుపైకి తీసుకొచ్చి కొడతారని హెచ్చరించారు. నీచమైన భాషతో వాళ్లు చేసే కామెంట్స్‌లో తన పేరు తీసేసి వాళ్లను ప్రోత్సహించే వాళ్ల పేర్లు పెట్టుకొని చూడలని సూచించారు. ఆ బాధ ఏంటో అప్పుడు తెలుస్తుందన్నారు. ప్రజాజీవితంలో ఉన్నాం కాబట్టి చూసీచూడనట్టు వెళ్లిపోతున్నామని ఇకపై ఉపేక్షిస్తే ఇది మరింత పెచ్చురిల్లితుందని ఆందోళన వ్యక్తం చేశారుజర్నలిస్టులపై అసెంబ్లీలో రేవంత్ చేసిన కామెంట్స్ ఆయన మాటల్లోనే...... "పెయిడ్ ఆర్టిస్టులను తెచ్చి వాటిని రికార్డు చేసి సోషల్ మీడియా పెడితే వాళ్లపై పోలీసులు కేసులు పెడితే మీకు దుఃఖం వస్తుంది. సోషల్ మీడియాలో పెట్టిన ఆ భాషను ఒక్కసారి చూడండి అధ్యక్ష. 2014లో కొత్తగా ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేసినప్పుడు ఛానల్స్‌లో ఏదో వెటకారంతో ఏదో వేస్తే ఏడాది బ్యాన్ చేశారు. చాలా మందిని జైల్లో పెట్టారు. ఇవాళ జైలుకు వెళ్లిన అమ్మాయి కూడా అప్పట్లో జైలుకు పోయి వచ్చారు. ఎవరు జర్నలిస్టులు అని నేను ఈ వేదికపై నుంచి అడగదలచుకున్నాను. ఐఅండ్‌పీఆర్ లేదా డీఐబీపీ ఆమోదించిన పత్రికలు ప్రసార సాధనాలు, వాళ్లు ఇచ్చే ఐడీ కార్డులు ఉన్న వాళ్లు జర్నలిస్టులా? ఎవడు పడితే వాడు ఏదో ట్యూబ్ పెట్టుకొని ఇష్టారాజ్యంగా అధ్యక్షా... ప్రజా జీవితంలో ఉన్నాం కాబట్టి ఓపిక పడతున్నాం అధ్యక్షా... రక్తం మరుగుతుంది. ఏందా భాష అధ్యక్షా? నిజంగా మీరు మనుషులా అని అడగదలుచుకున్నాం. మీకు భార్య బిడ్డలు లేరా? తల్లిదండ్రులు లేరా, మీ అమ్మనో చెల్లినో ఇలా అంటే వింటారా అని నేను అడుగుతున్నాను ఈ అరెస్టును ఖండించినవాడిని. నా భార్యను బిడ్డను తిడుతుంటే నాకు నొప్పి అవుతుంది కానీ ఓ ఆడపిల్లను అవమానిస్తుంటే నీకు నొప్పిలేదా? మీరుఏ సంస్కృతిలో ఉన్నారని అడుగుతున్నాను. తోలు తీస్తాను ఒక్కొక్కడ్ని ముఖ్యమంత్రిగా చెబుతున్నాను. బట్టలు విప్పి రోడ్డు మీద తిప్పిస్తా. ప్రజాజీవితంలో ఉన్న మమ్మల్ని విమర్శించండి. విశ్లేషించండి. మా గురించి మాట్లాడండి. ఇంట్లో ఉన్న ఆడబిడ్డల గురించి మాట్లాడే సంస్కృతి ఎక్కడి నుంచి వచ్చింది. తెలంగాణ సమాజం ఇదేనా. ఈ చైతన్య ప్రాంతంలో ఎదురించి నిలబడిన వాడే మొనగాడు. ఆధిపత్యంపై కొట్లాడిన గడ్డ ఇది. ఈ సంస్కృతిని సర్వనాశనం చేసి విష సంస్కృతిని నోటికి వచ్చిన మాట్లాడించి వాటిని పోస్టు చేయించి ఇదేం పైశాచిక ఆనందం. వాళ్లు తిట్టిన తిట్లకు నా పేరు తీసి మీరు పెట్టండి. మీకు అన్నం తినబుద్ధి అవుతుందేమో చూస్తాను. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే బలహీనమైపోయినట్టా అధ్యక్ష. అట్లా అనుకుంటున్నారా. ఓపిక పట్టిన. ఇంకా ఎంతమంది ఉన్నారో తెలియదు. నాకు చికాకు వచ్చిందని తెల్వదు. లక్షల మంది రోడ్లపైకి వచ్చి బట్టలిప్పదీసి కొడతారు. నేను వద్దంటున్నా కాబట్టి చట్టంపై గౌరవం ఉంది కాబట్టి ఏమనకుండా ఊరుకుంటున్నాం. చంద్రశేఖర్‌రావు మీ పిల్లలకు చెప్పుఇది మంచిది కాదు. మానసికంగా కుంగదీసి దెబ్బ తీయొచ్చని అనుకుంటున్నారేమో. అలా కుదరుదు. హద్దుదాటితే, మాట జారితే ఫలితం ఎలా ఉంటుందో మీరు అనుభవిస్తారు. పదవి ఎంతకాలం ఉందనేది కాదు. ఎట్ల ఉన్నామో అన్నదే నేను లెక్కగడతా. ఆత్మగౌరవం చంపుకొని లాలూచి పడి రాజకీయం నేను చేయను అధ్యక్ష. ఉన్నతం కాలం నిటారుగా ఉంటా, ఏది పడితే అది మాట్లాడితే ఊరుకోను. అవసరం అయితే చట్టాన్ని సవరించే పని చేస్తాం.

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు అన్యాయం

(మొదటి తరువాయి)

చెప్పారు. 299 టీఎంసీల నీటి వినియోగం కంటే ఎక్కువ ప్రాజెక్టులు లేవని తెలిపారు. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్‌చావును సీఎం రేవంత్ రెడ్డి కోరుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో హరీష్‌రావు చిట్‌చాట్ చేశారు. తెలంగాణ కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన కేసీఆర్ చావు కోరుకోవడం తప్పు.. అందుకే అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి స్పీచ్‌ను బహిష్కరించామని హరీష్‌రావు అన్నారు. తెలంగాణలో ప్రాజెక్టులు కట్టలేదు కాబట్టి..299 టీఎంసీల నీరు తాత్కాలికంగా కేటాయించారని హరీష్‌రావు గుర్తుచేశారు. ప్రాజెక్టులు కట్టని పాపం కాంగ్రెస్‌దేనని విమర్శించారు. ఢిల్లీకి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ వెళ్లారని.. నీటి కేటాయింపులపై చర్చించారని చెప్పారు. తెలంగాణకు అన్యాయం జరిగేలా ఎందుకు ఒప్పుకుని వచ్చారని హరీష్‌రావు ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడు కోసం పీజేఆర్ కొట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పదవుల కోసం పెదవులు మూసుకున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఒక్క రోజు కూడా వ్యతిరేకించలేదని.. 40 రోజులు అసెంబ్లీని స్థంభింపజేశామని గుర్తుచేశారు. తెలంగాణ కోసం తాము ఆ రోజు ఆరు మంత్రి పదవులు వదులుకున్నామని చెప్పారు. మంత్రి ఉత్తమ్ ఏపీ సీఎం చంద్రబాబు దగ్గరకు వెళ్లి భోజనం చేసి వచ్చారు.. కృష్ణ నీటిలో తెలంగాణకు అన్యాయం చేశారని హరీష్‌రావు మండిపడ్డారు. ఆ తర్వాత ఉత్తమ్ కుమార్ రెడ్డి శ్రీశైలం ఖాళీ చేసే లాగా ద్రోహం చేశారని హరీష్‌రావు విమర్శించారు. సెక్షన్ 3ను సాధించింది కేసీఆర్ అని గుర్తుచేశారు. 573 టీఎంసీల నీళ్లు సెక్షన్ 3 ద్వారా తెచ్చింది తామేనని చెప్పారు. ద్రోహ చరిత్ర ఉత్తమ్‌ది.. త్యాగ చరిత్ర బీఆర్ఎస్‌ది అని ఉద్ఘాటించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై స్టే తెచ్చింది బీఆర్ఎస్ అని తెలిపారు. నల్గొండలో పంటలు ఎండిపోవడానికి కాంగ్రెస్ కారణం.. కృష్ణ నీళ్లను సముద్రంలో కలిపారని ధ్వజమెత్తారు. కేసీఆర్ సీతారామ ప్రాజెక్టు కట్టడం వల్ల ఖమ్మం జిల్లాకు నీళ్లు ఇవ్వగలిగామని గుర్తుచేశారు. హుజూర్ నగర్‌ను ముంపునకు గురి చేసి ఆంధ్రాలో మూడో పంటకు నీళ్లు ఇచ్చారని ఆరోపించారు. పులిచింతల నిర్వాసితులకు వందల కోట్ల రూపాయలు ఇచ్చి కాపాడుకున్నామని హరీష్‌రావు పేర్కొన్నారు.

## 2029 ఎన్నికలు లక్ష్యంగా పనిచేయాలి

(మొదటి తరువాయి)

ఈ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు, తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, ఉండి మాజీ ఎమ్మెల్యే రామరాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..' గడిచిన ఐదేళ్లపాటు నాతో సహా టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ ఇబ్బందులు పడ్డారు. టీడీపీకి ఒక పటిష్టమైన యంత్రాంగం ఉంది. ఇకపైనా పార్టీ యంత్రాంగం ఎప్పటికప్పుడు మరింత పటిష్ఠంగా ఉండాలి. ఎన్ని ఒడిదుడుకులు, ఇబ్బందులు వచ్చినా టీడీపీ ఎప్పుడూ అధైర్య పడలేదు. ఎన్ని కష్టాలు ఎదురైనా కార్యకర్తలు ఎప్పుడూ నా వెంటే ఉన్నారు. ఎప్పటికప్పుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు నన్ను ఆదరిస్తూనే ఉన్నారు. ఎవ్వరికీ దక్కని గౌరవం టీడీపీకి, నాకూ దక్కింది. అది నా పూర్వ జన్మ పుణ్యం. గత ఎన్నికల్లో జనసేనతో పొత్తు పెట్టుకున్నాం. ఆంధ్రప్రదేశ్ బాగుపడుతుందనే బీజేపీతో కలిసి పని చేస్తున్నాం. ఏపీ సర్వనాశనం అయిపోతుందనే కలిసి వెళ్లాలనే నిర్ణయించి ముందుకు వెళ్తున్నాం. ముఖ్యమంత్రిగా ఉండి చాలా కష్టాలు చూస్తున్నా. సీఎం అంటే అనుభవించడం కాదు. ఏపీ సమస్యలు ఎలా పరిష్కరిస్తారని చాలామంది అడిగారు. దానికి ఒకటే మార్గం.. ఒకటి పారిపోవడం లేదా రెండు్గ చేయటం. నేను ఎంచుకున్నా. 9 నెలలుగా ఆర్థిక వ్యవస్థ వెసులుబాటు లేదు. గత ప్రభుత్వం వల్ల వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయి. వ్యవస్థలు సరిగా పనిచేయడం లేదు. సూపర్ సిక్స్‌లో ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశాం. కేంద్రం నుంచి వచ్చే నిధులను అభివృద్ధితోపాటు మిగిలిన వాటిని సంక్షేమానికి వాడుతున్నామని అన్నారు.

## భానుడు భగభగలు

(మొదటి తరువాయి)

వాతావరణ కేంద్రం ప్రకారం.. దిగువ ట్రోపోఆవరణములో ఆంధ్రప్రదేశ్ – యానాంలో ఆగ్నేయ, నైరుతి దిశగా దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి.ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ – యానాం:– శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :– శనివారం, ఆదివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. వేడి, తేమతో కూడిన అసౌకర్యమైన వాతావరణము ఏర్పడే ఉంది. సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 3 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముంది. శనివారం, ఆదివారం, సోమవారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. గరిష్ట ఉష్ణోగ్గతలు క్రమముగా 2 నుండి 4 డిగ్రీల సెంటీగ్రేడ్ ఎక్కువగా నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. తెలంగాణలో కూడా భారీగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. శనివారం 8 జిల్లాల్లో 41 నుంచి 44 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డ్ అయ్యే చాన్స్ ఉంది.. ఈ మేరకు ఆదిలాబాద్, జగిత్యాల, కొమురం భీం, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక.. నిన్న కూడా ఆదిలాబాద్, నిజామాబాద్, భద్రాచలం, మహబూబ్‌నగర్, మెదక్, రామగుండంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయని వెల్లడించింది.

# తరచూ రాహుల్ వియత్నాం పర్యటన

(మొదటి తరువాయి)

ఎక్కువ సమయం గడుపుతున్నారని భాజపా నేత, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ మీడియా సమావేశంలో విమర్శించారు. 'రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారు? వియత్నాం వెళ్లారని విన్నాను. తన సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీలోనూ ఆయన ఇన్ని రోజులు ఉండటం లేదు. తరచూ ఆ దేశాన్ని సందర్శిస్తుండటం ఆసక్తికరంగా ఉంది. నూతన ఏడాది సమయంలోనూ వియత్నాంలో ఉన్నారు. దాదాపు 22 రోజులు అక్కడ గడిపారు. ఆ దేశం పట్ల హఠాత్తుగా అంత ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందో చెప్పాలి' అని రవిశంకర్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నేతగా ఆయన భారత్‌లో అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలను భాజపా చాలా కాలంగా రాజకీయ అస్త్రాలుగా మలుచుకుంటోంది. గతేడాది డిసెంబరులోనూ ఆయన వియత్నాం పర్యటనపై విరుచుకుపడింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణంపై దేశమంతా సంతాపం వ్యక్తం చేస్తున్న వేళ.. కొత్త సంవత్సరం కోసం వియత్నాం వెళ్లారని ఆరోపించింది. కాంగ్రెస్ మాత్రం వీటిని కొట్టిపారేసింది. ఆయన ప్రైవేటు పర్యటనలను భాజపా రాజకీయం చేస్తోందని, ఒక వ్యక్తిగా ఆయనకు విదేశాలకు వెళ్లే హక్కు ఉందని స్పష్టం చేసింది.

# 214 మంది పాక్ సైనికులు హతం

(మొదటి తరువాయి)

జరిగిన రెస్క్యూ ఆపరేషన్ ముగిసిందని, 33 మంది మిలిటెంట్లను మట్టుబెట్టామని ప్రకటించింది. రైలులోని 21 మంది ప్రయాణికులతో పాటు నలుగురు సైనికులు చనిపోయారని పేర్కొంది. మిగతా ప్రయాణికులను క్షేమంగా తీసుకొచ్చామని ఉన్నతాధికారులు వెల్లడించారు. అయితే, ఈ ప్రకటనను బీఎల్‌ఏ ఖండించింది. ట్రెన్ హైజాక్ తర్వాత పాక్ ప్రభుత్వానికి 48 గంటల డెడ్ లైన్ విధించామని, ఆలోగా పాక్ జైళ్లలోని తమ వారిని విడుదల చేయకపోతే బందీలను చంపేస్తామని హెచ్చరించామని గుర్తుచేసింది. ప్రభుత్వం స్పందించకపోవడంతో డెడ్ లైన్ ముగియగానే తమ బందీలుగా ఉన్న 214 మంది పాక్ సైనికులను చంపేశామని వెల్లడించింది. పట్టాలను పేల్చివేసి జాఫర్ ఎక్స్ ప్రెస్ ను తమ కంట్రోల్ లోకి తీసుకున్నామని వివరించింది. ట్రెన్ లోని ప్రయాణికుల్లో పాక్ సోల్జర్లు కూడా ఉన్నారని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నామని, హైజాక్ చేసిన చోటునుంచి వారిని దూరంగా తరలించామని పేర్కొంది. తమ హెచ్చరికలను పాక్ ప్రభుత్వం లెక్కచేయకపోవడంతో గత్యంతరం లేక వారందరినీ మట్టుబెట్టామని బీఎల్‌ఏ ప్రతినిధి మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు.

## బీజేపీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నాం

(మొదటి తరువాయి)

బండి సంజయ్ మాట్లాడారు. బీజేపీకి ఎవరితోనూ రహస్య ఎజెండాలు, సమావేశాలు ఉండవని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు.. బీజేపీని అడిగే ఇచ్చారా అని ప్రశ్నించారు. పంటలు ఎండుతుంటే కాంగ్రెస్‌కు పట్టదా అని నిలదీశారు. బీఆర్ఎస్‌ను జాకీ పెట్టి లేపినా ఇక లేవదని విమర్శించారు. డిలీమిటేషన్‌పై ఎలాంటి నిర్ణయం జరగలేదని అన్నారు. ఒక వర్గం, ప్రాంతం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు. కేంద్రం ప్రకటన చేయకముందే ప్రతిపక్షాలు హడావుడి చేస్తున్నాయని అన్నారు. హైదరాబాద్ డ్రగ్స్‌కు అడ్డాగా మారిందని బండి సంజయ్ ఆరోపించారు.

# 41 దేశాలపై ట్రావెల్ బ్యాన్

(మొదటి తరువాయి)




41 దేశాల పౌరులు అగ్రరాజ్యంలోకి రాకుండా త్వరలో ప్రయాణ ఆంక్షలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఒక ఇంటర్నల్ మెమో బయటికొచ్చింది. అందులో మొత్తం ఈ 41 దేశాలను మూడు గ్రూప్‌లుగా విభజించినట్లు సమాచారం. పది దేశాలతో ఉన్న మొదటి గ్రూప్‌లో అఎ÷–గానిస్థాన్, ఇరాన్, సిరియా, క్యూబా, ఉత్తరకొరియా వంటివి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాల పౌరులకు వీసాల జారీ పూర్తిగా నిలిపివేయనున్నారని ప్రచారం. ఇక, రెండో గ్రూప్‌లో ఇరిట్రియా, హైతీ, లావోస్, మయన్మార్, దక్షిణ సూడాన్ దేశాలున్నాయి. వీటిపై పాక్షిక ఆంక్షలు అమలుచేయనున్నారని ఆ మెమోలో పేర్కొన్నారు. ఈ దేశాలకు పర్యటక, విద్యార్థి వీసాల వంటివి జారీ చేయకూడదని భావిస్తున్నారు. అయితే వీటికి కొన్ని మినహాయింపులు కల్పించే అవకాశాలున్నాయి. మూడో గ్రూప్‌లో పాకిస్థాన్, భూటాన్ సహా 26 దేశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ దేశాలు 60 రోజుల్లోపు తమ 'లోపాలను పరిష్కరించుకోవడానికి' ప్రయత్నాలు చేయకపోతే అక్కడి పౌరులకు వీసా జారీని పాక్షికంగా నిలిపివేయాలని యూఎస్ యంత్రాంగం భావిస్తున్నట్లు ఆ మెమోలో ఉంది. ప్రస్తుతానికి ఈ జాబితాను అమెరికా మీడియా సంస్థలు ప్రచారం చేయగా.. ఇందులో మార్పులు ఉండొచ్చని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆమోదం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనున్నట్లు సమాచారం. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఇలాంటి నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇరాన్ సహా ఏడు ముస్లిం మెజారిటీ దేశాల ప్రయాణికులపై నిషేధం విధించారు. అప్పట్లో ఈ నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఇక, 2023లోనూ ట్రంప్ ఈ ప్రణాళికల గురించి ప్రస్తావించారు. రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపడితే గాజా స్ట్రిప్, లిబియా, సోమాలియా, సిరియా యెమెన్ వంటి దేశాల నుంచి పౌరుల రాకపై ఆంక్షలు విధిస్తానని తెలిపారు. దేశ భద్రతకు ముప్పు అని భావించేవారిని అమెరికాలోనికి ఎన్నటికీ రానివ్వబోమని అన్నారు.

## తెలుగు పంచాంగం 16/3/2025,ఆదివారం



సూర్యోదయం & సూర్యాస్తమయం:
ఉదయం 6:26 | సాయంత్రం 6:22
చంద్రోదయం & చంద్రాస్తమయం:
రాత్రి 10:03 ఎ ఉదయం 8:27 (మార్చి 17)
చంద్ర మాసం & పక్షం:
ఫాల్గుణ మాసం | కృష్ణ పక్షం
తిథి:
తృతీయ: మార్చి 16 సాయంత్రం 4:58 నుండి మార్చి 17 రాత్రి 7:27 వరకు
నక్షత్రం:
చిత్త: మార్చి 16 ఉదయం 11:45 నుండి మార్చి 17 మధ్యాహ్నం 2:30 వరకు
అశుభ సమయాలు :
రాహుకాలం: సాయంత్రం 4:52 నుండి 6:22 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:25 నుండి 1:55 వరకు
వర్జ్యం: ఉదయం 7:36 నుండి 9:22 వరకు
శుభ సమయాలు :
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:01 PM నుండి 12:48 PM వరకు

# మోటార్ సైకిల్ దొంగలు పట్టివేత



**ఆమనగల్లు, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
డిసెంబర్ 2024లో విటాయిపల్లి గ్రామానికి చెందిన సభావత్ వాల్య తమ ఇంటి ముందు పార్క్ చేసిన మోటార్ సైకిల్ దొంగలింపు కేసులో ఆమనగల్లు పోలీసులు విజయం సాధించారు. రాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మోటార్ సైకిల్ దొంగలించడం జరిగింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. తద్వారా, సరూర్నగర్, హైదరాబాద్‌కు చెందిన హాజీ అనే వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి దొంగిలించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని ఈ రోజు మేజిస్ట్రేట్ ఉత్తర్వుల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు ఆమనగల్లు ఎస్ఐ తెలిపారు.

# ఎమ్మెల్యే శంకర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఏసిపి రంగస్వామి

-ఏసిపి రంగస్వామి ఆధ్వర్యంలో పలువురు పోలీస్ శాఖ సిబ్బంది శుభాకాంక్షలు



**షాద్ నగర్, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మదినం సందర్భంగా స్థానిక ఏసిపి రంగస్వామి ఆధ్వర్యంలో పలువురు సిఐలు ఎస్సైలు తదితర సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఎమ్మెల్యే శంకర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఏసిపి రంగస్వామి ఆయనకు ప్రత్యేకంగా శాలువా కప్పి బొకే అందజేయగా నియోజకవర్గంలోని ఆయా పోలీస్ స్టేషనులకు సంబంధించిన సీఐలు ఎస్సైలు తదితర సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సి విజయ్ కుమార్ తదితర సిఐలు పాల్గొన్నారు..

# చెప్పులు కుట్టి జీవించే వారిపై మున్సిపల్ అధికారుల ప్రతాపం ఆపాలి





**-సిపిఐ వనపర్తి శాఖ**

**వనపర్తి,మార్చి 15 ( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణం షాపింగ్ కాంప్లెక్స్ ఎదుట షెడ్లు నిర్మించుకొని చెప్పులు కుట్టి జీవించే చర్మకారులపై మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిబ్బంది ప్రతాపం చూపించడం ఆపాలని సిపిఐ పట్టణ కార్యదర్శి జే రమేష్, జిల్లా నేత గోపాలకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద, మున్సిపల్ సిబ్బంది కూల్చివేసిన చర్మకారుల షెడ్డును, తొలగించిన బండలను పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ చౌక్ లో డ్రైనేజీలను ఆక్రమించి కొందరు నిర్మించిన మెట్లను, బ్లాక్ అయిన డ్రైనేజీ ని పరిశీలించి మాట్లాడారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద భారీ డ్రైనేజీ పై చెప్పులు కుట్టే దళితులు 20 ఏళ్ల క్రితం నుండి తడికల షెడ్డు వేసుకొని చెప్పులు కుట్టి బతుకుతున్నారన్నారు. డ్రైనేజీ మురుగు తీసేందుకు షెడ్లు అడ్డంగా ఉన్నాయనే నెపంతో సానిటరీ ఇన్స్పెక్టర్ వాటిని తీయించాలని సిబ్బంది పురమయిస్తున్నారన్నారు. శనివారం మున్సిపల్ సిబ్బంది ఒక షెడ్డును బండలను ధ్వంసం చేశారన్నారు. షెడ్లను తొలగించకుండానే డ్రైనేజీని శుభ్రం చేసే అవకాశం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా చెప్పులు కుట్టే దళితులను అక్కడి నుంచిపంపేయాలన్న దురుద్దేశమే అధికారులలో కనిపిస్తోందన్నారు. షెడ్లను తొలగిస్తే చెప్పులు కుట్టే దళితుల బతుకులు రోడ్డున పడతాయన్నారు. అంబేద్కర్ చౌక్ రోడ్డు, రాజు చౌక్, కొత్త బస్టాండ్, జూనియర్ కాలేజ్ రోడ్డు, వివేకానంద చౌరస్తాతదితర ప్రాంతాల్లో రోడ్డు పక్కన పెద్ద పెద్ద ఇల్లు షాపులు నిర్మించుకున్న వారు డ్రైనేజీలను ఆక్రమించి మెట్లు నిర్మించారన్నారు. డ్రైనేజీలపై నిర్మించిన మెట్లను తొలగించమని మున్సిపల్ అధికారులు ఎందుకు అడగడం లేదన్నారు. డ్రైనేజీలపై మెట్లు నిర్మించడంతో చెత్త చెదారం డ్రైనేజీల్లో పేరుకుపోయి రోడ్లపై వెళ్లే వారికి కంపు కొడుతోందన్నారు. డ్రైనేజీలు ఆక్రమించి మెట్లు నిర్మించిన వారు సంపన్నులు కావడంతో మెట్లు తీయమని అడిగే ధైర్యం మున్సిపల్ అధికారులు శానిటరీ ఇన్స్పెక్టర్కు లేదన్నారు. చెప్పులు కుట్టేవారు పేదవారి కావడంతో డ్రైనేజీ పై షెడ్డు తీయమని వేధిస్తున్నారని విమర్శించారు.ముందుగా డ్రైనేజీలపై నిర్మించిన సంపన్నుల ఇండ్లు, షాపుల మెట్లను తొలగించి, తర్వాత మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ వద్దచెప్పులు కుట్టే వారి షడ్ల వద్దగల డ్రైనేజీ జోలికి రావాలన్నారు. అంతవరకు దళితుల షెడ్లు తీయమని కోరే నైతికత సానిటరీ ఇన్స్పెక్టర్ మున్సిపల్ అధికారులకు లేదన్నారు. దౌర్జన్యంగా షెడ్లను తొలగించే ప్రయత్నం చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో వివిధ ఆందోళన రూపాలతో ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. సిపిఐ నేత చిన్న కురుమన్న, చెప్పులు కుట్టే కార్మికులు శాంతయ్య, వెంకటేశ్వర్లు, నజీర్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కమిషన్ల నిధులను విడుదల చేయండి

శాసనమండలిలో మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గత మూడు నెలలుగా కమిషన్ల నిధులు రాక రాష్ట్రవ్యాప్తంగా రేషన్ డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి శనివారం శాసనమండలిలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. రూ. 70 కోట్లకు పైగా నిధులు బకాయిలు ఉన్నాయని, ఇటీవలనే చేగుంటలో రేషన్ డీలర్ ప్రభాకర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని, నిధులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ రేషన్ డీలర్లకు 5000 వేతనం, 300 కమిషన్ ఇస్తామని ఎన్నికల సమయం చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. గురుకుల పాఠశాలలో విద్యార్థుల అవస్థలు కొనసాగుతూనే ఉన్నాయని, విద్యార్థులు అనారోగ్యాల బారినపడి చెందుతున్నారని, ఫుడ్ పాయిజన్ అయ్యి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం గురుకుల పాఠశాలల పురోగతిపై దృష్టి సారించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుతారనే విషయాన్ని గ్రహించి, వాళ్లకు పౌష్టికాహారాన్ని ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# రాగి అంబలి కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి



**కడ్తాల్,మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల బస్టాండ్ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో లయన్ జి. చెన్న కిషన్ రెడ్డి పరివేక్షణలో ప్రతి సంవత్సరం మాదిరిగానే వేసవి కాలంలో ఆరోగ్య ప్రసాదం రాగి అంబలి అన్నప్రసాదంను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా రంజాన్ మాసం సందర్భంగా కడ్తాల పట్టణానికి చెందిన స్వర్గీయ మహమ్మద్ బాసిత్ అలి – ఖైరున్నిసా బేగం మాజీ ఉపసర్పంచ్ గారి జ్ఞాపకార్థం వారి కుమారులు లయన్ జహంగీర్ అలి, ఆసిఫ్ అలీ ల అధ్వర్యంలో ప్రారంభమైనా అంబలి కేంద్రం రోజువారీగా కొనసాగుతుందని ప్రస్తుత వేసవికాలంలో బాటసారులకు ఈనెల 14 నుంచి 23 వరకు ప్రయాణికులకు బస్టాండ్ ఆవరణలో ఉన్నవారికి రాగిజావ పంపిణీ చేస్తున్నారు. రాగి జావా తీసుకోవడం వల్ల ఎంతో పౌష్టికాహారం లభిస్తుందని జహంగీర్ అలి అన్నారు. ఈ కార్యక్రమంలో అమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, లయన్ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పిప్పళ్ళ వేంకటేశ్, మాజీ సర్పంచ్ వేణు గోపాల్, నాయకులు నేతి ప్రభు, లింగం, ఇమ్రాన్ బాబా, రాజేందర్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు - మత సామరస్యానికి ప్రతీక



**నాగర్ కర్నూల్, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని రూబీ గార్డెన్‌లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి నేతృత్వంలో నిర్వహించగా, సామాజిక సమైక్యతకు ప్రాధాన్యత ఇవ్వడమే ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీ కృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెఘరెడ్డి, అలంపూర్ నియోజకవర్గం ఏఐసీసీ సంపత్ కుమార్, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అంతేకాక, గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య కూడా హాజరయ్యారు. అదనంగా, వెల్దండ మండలానికి చెందిన సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకట గౌడు, ముస్లిం మైనార్టీ నాయకులు ఎండీ రషీద్, జిల్లాకు చెందిన యువకులు, సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు కొయ్యల పుల్లయ్య, తిరుపతి రెడ్డి, రాహుల్ నాయక్ తదితరులు ఈ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన పోలీసులు



**నారాయణపేట,మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలు పాటించాల్సిన అవసరంపై నారాయణపేట పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ పార్క్ వద్ద శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు వాహనదారులకు మార్గదర్శకాలు అందజేశారు. మద్యం సేవించి వాహనాలు నడపడం కఠినంగా నిషేధించబడినదని ఆయన స్పష్టం చేశారు. అలాగే, తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం చేయరాదని, వాహనాలకు సంబంధించిన పత్రాలు ఎల్లప్పుడూ కలిగి ఉండాలని సూచించారు. పోలీసులు అందించిన సూచనలు, సలహాలు పాటించడం ద్వారా రోడ్డు భద్రతను మెరుగుపరచవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొని, వాహనదారుల్లో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. తక్కువ వేగంతో వాహనాలు నడపాలని, రోడ్డు నియమాలను గౌరవించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమం స్థానికుల నుండి ప్రోత్సాహం పొందింది.

# ఎమ్మెల్సీ సత్యంని సన్మానించిన సిపిఐ నాయకులు



**కుత్బుల్లాపూర్,మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన సత్యంను సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సత్యంను శాలువాతో సత్కరించి, ఆయన ఉద్యమ జీవితం, ప్రజా ఉద్యమాల పట్ల అంకితభావాన్ని ప్రశంసించారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ, సత్యం ఉద్యమకారుడిగా ప్రజా ఉద్యమాలను నిర్మించి, జైలు జీవితం అనుభవించినప్పటికీ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి క్రమశిక్షణతో పనిచేసిన నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పనిచేస్తే పదవులు స్వయంగా వస్తాయని, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమామహేష్, కార్యవర్గ సభ్యులు హరినాథ్ రావు, శ్రీనివాస్, సదానంద్, వెంకటేష్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, విద్యార్థి నాయకుడు జంబు తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డిని కలిసిన శ్రీవర్ధన్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నిజామాబాద్ ప్రజల దశబ్దాల కళ పసుపు బోర్డు ను బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ఏర్పాటు చేయడం జరిగింది.పసుపు బోర్డు మొదటి చైర్మన్ గా నియమించిన పల్లె గంగా రెడ్డిని లిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి లి మర్యాద పూర్వకంగా కలిసి,శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడుతుందని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. పసుపు బోర్డు విజయం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి గారి మరియు స్థానిక పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ కృషి ఉందని తెలిపారు.వారితో పాటు జిల్లా అధ్యక్షులు దినేష్ కులకర్ణి మరియు జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# అమెరికా మిస్సైల్ దాడిలో.. ఐసిస్ చీఫ్ హతం



**న్యూఢిల్లీ మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ ఐఎస్ఐఎస్ గ్లోబల్ ఆపరేషన్స్ చీఫ్ అబ్దల్లా మక్కి ముస్లి అల్ రిఫాయి .. అమెరికా నిర్వహించిన వైమానిక దాడిలో హతమయ్యాడు. అబ్దల్లా మక్కిని అబూ ఖదీజా అని కూడా పిలుస్తారు. ఇరాకీ ఇంటెలిజెన్స్ ఇచ్చిన సమాచారంతో అమెరికా వైమానిక దళం దాడి చేపట్టింది. అబ్దల్లా మక్కి.. ఐసిస్ గ్రూపులో రెండవ స్థాయి కమాండెంట్‌గా ఉన్నాడు. మార్చి 13వ తేదీన జరిగిన ఆ స్ట్రయిక్‌లో మరో ఐసిస్ ఉగ్రవాది కూడా మరణించినట్లు తెలుస్తోంది. అమెరికా మిలిటరీ అధికారుల ప్రకారం.. అబూ ఖాదిజా .. ఇస్లామిక్ స్టేట్ ఉగ్ర సంస్థకు చెందిన లాజిస్టిక్స్, ప్లానింగ్, ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ చూసుకునేవాడు. డీఎన్ఏ మ్యాచింగ్ ద్వారా అబూ ఖాదిజా మృతదేహాన్ని ధ్రువీకరించారు. అబూ ఖాదిజాను హత మార్చిన అంశంపై ఇరాక్ ప్రధాని మొహమ్మద్ షియా అల్ సుదానీ స్పందించారు. ఇరాక్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ఖాదిజా మోస్ట్ డేంజరస్ ఉగ్రవాది అని తెలిపారు. అమెరికా సహకారంతో ఆపరేషన్ సక్సెస్‌ఫుల్‌గా చేపట్టినట్లు ఇరాక్ ప్రధాని వెల్లడించారు.

# శ్రీనగర్ తులిప్ తోటలు పర్యాటకులను ఆకర్షించేందుకు సిద్ధం



**శ్రీనగర్, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జమ్ము కశ్మీర్‌లోని శ్రీనగర్ తులిప్ తోటలు పర్యాటకులను అలరించేందుకు సిద్ధమయ్యాయి. ఈ తోటల్లో 74 రకాల తులిప్ పూలతో కూడిన దాదాపు 17 లక్షల పూలు మర్చి 20 తర్వాత పర్యాటకులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. ఈ తోటల నిర్వహణ కోసం గార్డెనర్లు 11 నెలలుగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. కశ్మీర్ వ్యాలీలో తులిప్ తోటలు అతి పెద్ద పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తున్నాయి. ఈ పూల తోటలు కేవలం ప్రకృతి అందాలను మాత్రమే కాకుండా, పర్యాటకులకు ఒక ప్రత్యేక అనుభూతిని అందిస్తాయి. తులిప్ పూల సీజన్ ప్రారంభం కాశ్మీర్‌లో పర్యాటక రంగానికి కొత్త ఊపును తీసుకురావడం ఖాయం.

# బీచ్‌లో చనిపోయిన జెల్లీ ఫిష్‌లు..
## -పర్యాటకులు ఆందోళన



**భువనేశ్వర్‌మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
బీచ్ ఒడ్డుకు చనిపోయిన జెల్లీ ఫిష్‌లు కొట్టుకువస్తున్నాయి. వీటి కారణంగా సముద్రంలో స్నానం చేసే వారు దురదల బారిన పడుతున్నారు. కొంతమంది అనారోగ్యం పాలై ఆసుపత్రుల్లో చేరుతున్నారు. దీంతో బీచ్‌లో జెల్లీ ఫిష్‌లు తేలుతుండటంపై పర్యాటకులు ఆందోళన చెందుతున్నారు. ఒడిషాలోని ప్రముఖ పూరీ బీచ్ ఒడ్డుకు చనిపోయిన జెల్లీ ఫిష్‌లు పెద్ద సంఖ్యలో కొట్టుకువస్తున్నాయి. సముద్రం నీటిపై అవి తేలుతున్నాయి.కాగా, సముద్రంలో స్నానం చేసే పర్యాటకులు జెల్లీ ఫిష్‌ల కారణంగా దురదల బారిన పడుతున్నారు. గత నెల రోజులుగా పూరీ బీచ్‌లో స్నానం చేసిన వారిలో కొందరు వ్యక్తులు చికిత్స కోసం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చేరారు. హాస్పిటల్‌లోని డాక్టర్లు కూడా దీనిని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో పూరీ బీచ్‌ను శుభ్రం చేయాలని, పరిశుభ్రతను కాపాడేందుకు తక్షణం చర్యలు తీసుకోవాలని పర్యాటకులు, సముద్ర ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ఎమ్మెల్యే శంకర్ కు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి"

-డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండ సురేఖ, రాజగోపాల్ రెడ్డి తదితరులు శుభాకాంక్షలు
-టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సహచర ఎమ్మెల్యేలు శ్రీహరి, పలువురి శుభాకాంక్షలు



**హైదరాబాద్, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బడుగు బలహీనవర్గాల నేత, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే పీర్లపల్లి శంకర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలుసుకొని స్వయంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రామ్మోహన్ రెడ్డి, తదితరులు ఎమ్మెల్యే శంకర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆత్మీయంగా సన్మానించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పలువురు పూల బొకేలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా అనేక సేవలు అందిస్తూ కాంగ్రెస్ పార్టీకి కీలకంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మంచి రాజకీయ అభివృద్ధి కూడా సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సహచర ఎమ్మెల్యేలు మంత్రులకు అందరికీ పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా తనపై ఎంతో అభిమానం చాటుతూ కార్యకర్తలు పార్టీ శ్రేణులు నాయకులు అధికారులు జర్నలిస్టులు ఎంతోమంది శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉన్నారని వారందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తన పట్ల ఎంతో ఆత్మీయత అభిమానం చాటుకున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటానని ఎమ్మెల్యే శంకర్ మీడియాతో అన్నారు..

# తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరే ఉంచాలి

-ఉన్న పేరు తొలగింపు సమంజసం కాదు
-ఆర్యవైశ్యుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయవద్దు
-వారి మనోభిప్రాయాలను గౌరవించండి
-సురవరం ప్రతాపరెడ్డి పేరుని మరే సంస్థకైనా పెట్టొచ్చు
-పొట్టి శ్రీరాములు ఆంధ్రా.. అయినా, స్వాతంత్ర్య సమరయోధుడు కూడా
-సీఎం మంత్రివర్గం సహా శాసనసభ ఈ విషయాన్ని పున: సమీక్షించాలి
-పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు పై ఆర్యవైశ్య సంఘాల అభ్యర్థన

**హైదరాబాద్, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరును ఖరారు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టడం పట్ల తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్యవైశ్య మహాసభ, ఇతర సంఘాలు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తున్నాయి. పున: సమీక్షించాలని కోరుతున్నాయి. సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణ వైతాళికులు. వారిని గౌరవించి తీరాలి. ఎప్పుడో పెట్టిన ఓ వైతాళికుడి పేరు తొలగించి, అవమానించారన్న అపవాదును మోయడం కంటే, ఏదైనా కొత్త ప్రాజెక్టుకుగాని, ప్రభుత్వ సంస్థలకు గాని వారి పేరు పెట్టినట్లయితే సముచితంగా ఉంటుంది, ఈ విషయాన్ని పునరాలోచించి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి అదే పేరును ఎలాంటి మార్పు చేయకుండా కొనసాగించాలని సమస్త ఆర్యవైశ్యులు అభిప్రాయం. ఈ మా మనోభిప్రాయాన్ని మరోసారి ఆలోచించి సమీక్షించి తగు నిర్ణయం తీసుకోవాలని తమకు, తమ ద్వారా రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నాం అని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు మిడిదిడ్డి శ్యాంసుందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# బిజినెస్

## నయా కార్లతో జోష్

-ఈ నెలలో విడుదలకానున్న నాలుగు మాడళ్లు
-వీటిలో రెండు ఈవీ, మరో రెండు అప్‌డేటెడ్ కార్లు




**న్యూఢిల్లీ, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** దేశీయ రోడ్లపైకి మరో నాలుగు కొత్త మాడళ్లు దూసుకుపోవడానికి రెడీ అవుతున్నాయి. కార్ల తయారీలో అగ్రగామి సంస్థలైన మారుతితోపాటు ఎంజీ, వొల్వో, కియాలు తమ కొత్త మాడళ్లను అందుబాటులోకి తీసుకురాబోతున్నాయి. వీటిలో రెండు ఎలక్ట్రిక్ వాహనాలు కాగా, మరో రెండు ఎస్‌యూవీలు. ఈ మాడళ్లను ఈ నెల చివర్లో మార్కెట్‌కు పరిచయం చేస్తున్నాయి. వాటి వివరాలు..

**మారుతి ఈ-విటారా**

దేశవ్యాప్తంగా ఈవీ కార్ల విక్రయాలు టాప్‌గేర్‌లో దూసుకుపోతున్నాయి. దీంతో కార్ల తయారీ సంస్థలు వీటిపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నాయి. దీంట్లోభాగంగా మారుతి కూడా తన ఈ-విటారాను ఈ నెలలోనే మార్కెట్‌కు పరిచయం చేయబోతున్నది. ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన ఈ మాడల్..విడుదలకంటే ముందే షోరూంలలో ప్రదర్శిస్తున్నది కూడా. సింగిల్ చార్జింగ్‌తో 500 కిలోమీటర్లకు పైగా ప్రయాణించనున్న ఈ మాడల్ ధర రూ. 18 లక్షల నుంచి రూ. 26.5 లక్షల మధ్యలో ఉంటుందని అంచనా.

**ఎంజీ సైబర్‌స్టార్**

చైనాకు చెందిన ఆటోమొబైల్ దిగ్గజం ఎంజీ..మరో ఈవీ మాడల్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేయబోతున్నది. రెండు సీట్లు కలిగిన ఎలక్ట్రిక్ స్పోర్ట్ కారు సైబర్‌స్టర్‌ను ఈ నెలలోనే అందుబాటులోకి తీసుకురాబోతున్నది. 77 కిలోవాట్ల బ్యాటరీతో తయారైన ఈ కారు కూడా 600 కిలోమీటర్లు ప్రయాణించనున్నదని అంచనా. ప్రస్తుతానికి ఈ మాడల్ ధరను విడుదల చేయకపోయినప్పటికీ దీని ధర రూ. 50 లక్షల నుంచి రూ. 60 లక్షల మధ్యలో నిర్ణయించింది.

## ఈవీ చార్జింగ్ స్టేషన్లకు ప్రోత్సాహమేది?..

**హైదరాబాద్, మార్చి మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)** రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం అంతకంతకూ పెరుగుతున్నా, ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటులో ప్రోత్సాహం కరువైంది. ముఖ్యంగా విద్యుత్తు సంస్థలే మోకాలడ్డుతున్నాయి. రాష్ట్రంలోని పెట్రోల్ బంకుల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినప్పటికీ..విద్యుత్ సంస్థలు మాత్రం సహాయ సహకారాలు అందించడం లేదు. ఈ మేరకు హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐవోసీ, చార్జ్‌జోన్, నయారా, అదానీ, జియో వంటి సంస్థలు ఈవీ చార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు దరఖాస్తులు చేసుకున్నాయి. హైదరాబాద్ సహా జిల్లా కేంద్రాలు, చిన్న పట్టణాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 300 స్టేషన్ల ఏర్పాటుకు అనుమతులు లభించాయి. ఈ స్టేషన్ల ఏర్పాటుకు అవసరమయ్యే ట్రాన్స్‌ఫార్మర్లు, ఉపకరణాలు, పరికరాలను డిస్కమ్‌లే సరఫరా చేయాల్సివున్నది. ఈ స్టేషన్ల కోసం 63 కేవీఏ, 100 కేవీఏ, 160 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లతోపాటు, కేబుళ్లు,



ఏబీ స్విచ్ బోర్డు వంటి పరికరాలను డిస్కంలు సరఫరా చేయాలి. వాటికి కావాల్సిన నగదును కంపెనీలు చెల్లించాక డిస్కమ్ స్టోర్స్ నుంచి ఆయా సంస్థలకు వాటిని అందజేయాలి. ఇందుకు సంబంధించి 3 నెలల క్రితమే ఒక్కో సంస్థ రూ. 3.5 లక్షల నుంచి రూ. 4 లక్షల వరకు నగదును డిస్కమ్‌లకు చెల్లించాయి. నిబంధనల ప్రకారం మూడు రోజుల్లో పరికరాలను అందించాల్సి ఉన్నది. 15 రోజుల్లో బిగించాలి. కానీ మూడు నెలలు దాటినా ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాలను డిస్కమ్‌లు సరఫరా చేయడమే లేదు. దీంతో ఆయా సంస్థల ప్రతినిధులు డిస్కమ్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. అయినా కనీస స్పందన కరువైంది. ఈ ప్రభావం అంతిమంగా ఈవీ వాహన వినియోగదారులపై పడుతున్నది. పలుచోట్ల స్టేషన్లు లేక చార్జింగ్ చేసుకోలేక వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. దీంతో ఈవీ వాహనదారులు తమ ఇంటిలోనే చార్జింగ్ పెట్టుకుంటున్నారు. ఇది ప్రమాదం అని తెలిసిన సరిపడ చార్జింగ్ స్టేషన్లు లేకపోవడంతో ఇంట్లో విద్యుత్‌తో సరిపెట్టుకుంటున్నారు.

## స్టార్ లింక్ సేవలకు భారత్ షరతులు


**న్యూఢిల్లీ, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సంస్థ శాటిలైట్ వ్యవస్థ ద్వారా ఇంటర్నెట్ సేవలు అందించేందుకు భారత్‌లో రంగం సిద్ధమైంది. ఇప్పటికే మన దేశానికి చెందిన జియో, ఎయిర్‌టెల్‌తో స్టార్‌లింక్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. అయితే స్టార్‌లింక్ భారత్‌లో సేవలు ప్రారంభించడానికి కేంద్రం కొన్ని కఠిన షరతులు విధించినట్లు తెలిసింది. సున్నితమైన, సమస్యాత్మకమైన ప్రాంతాలలో శాంతి భద్రతల సమస్యను అదుపు చేసేందుకు కమ్యూనికేషన్ సేవలను నిలిపివేయడానికి, రద్దు చేయడానికి స్టార్‌లింక్ నియంత్రణ కేంద్రాన్ని భారత్‌లోనే ఏర్పాటు చేయాలని భారత్ డిమాండ్ చేసింది. విపత్తు నిర్వహణ, ప్రజా భద్రత కోసం అవసరమైనప్పుడు అధికార మార్గాలు, చట్ట అమలు సంస్థల ద్వారా కాల్ సర్వీసులను యాక్సెస్ చేసి తమ అదుపులోనికి తీసుకునే అధికారం ఉండాలని నిర్దేశించింది. కాగా, అత్యవసర సమయాలలో ముఖ్యంగా శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు ఆయా నెట్‌వర్క్ కంపెనీల కంట్రోల్ సెంటర్లకు ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చి వాటిని నిలిపివేయమని ఆదేశిస్తుందని, అయితే




కంట్రోల్ సెంటర్‌లు అమెరికా లాంటి దేశాల్లో ఉంటే వాటిపై నియంత్రణ భారత ప్రభుత్వం చేతిలో ఉండదని ఓ కేంద్ర ప్రభుత్వ అధికారి తెలిపారు.

## రోహిత్ శర్మకు ప్రమోషన్..!

**న్యూఢిల్లీ, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రమోషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టును విజేతగా నిలబెట్టడంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఈ ఊహాగానాలకు రోహిత్ శర్మ చెక్ పెట్టాడు. తాను వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం లేదని, వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరాడు. కానీ ఎప్పటి వరకు జట్టులో కొనసాగుతాననే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడి రిటైర్మెంట్ తీసుకోవాలనే యోచనలో రోహిత్ శర్మ ఉన్నట్లు వార్తలు వచ్చాయి. మరోవైపు గతేడాది ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమైన రోహిత్




శర్మ.. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దాంతో రోహిత్ టెస్ట్ కెరీర్ ముగిసిందని, ఇంగ్లండ్ పర్యటనకు అతను దూరంగా ఉంటాడని కూడా ప్రచారం జరిగింది. జస్‌ప్రీత్ బుమ్రానే టీమిండియా టెస్ట్ టీమ్ నడిపిస్తాడని అంతా భావించారు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నేపథ్యంలో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది. బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మ మెరుగ్గా రాణించాడు. దాంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్టర్లు నిర్ణయించారట. మరోవైపు 2027 వరకు ఫిట్‌గా ఉండేందుకు రోహిత్ శర్మ ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సాయంతో రోహిత్.. ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాడట. 'రోహిత్ ప్రణాళికలో నాయర్ పాత్ర చాలా కీలకం. అతనికి తెలివైన కోచ్‌గా మంచి పేరు ఉంది. అభిషేక్ నాయర్‌కు లెటెస్ట్ బ్యాటింగ్ టెక్నిక్, స్టైల్ బాగా తెలుసు. కేఎల్ రాహుల్ సహా భారత జట్టులో చాలా మంది ఆటగాళ్లు అతని సహకారం తీసుకున్నారు.'అని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

## సూర్యకుమార్ కు ముంబయి జట్టు పగ్గాలు?


**న్యూఢిల్లీ, మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** 2025 ఐపీఎల్?కు రంగం సిద్ధమైంది. మరో వారం రోజుల్లో టోర్నమెంట్? ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్?కతా- ఆర్సీబీ మ్యాచ్?తో ఈ ఎడిషన్?కు తెర లేవనుంది. ఈ క్రమంలో ఈసారి ఏయే జట్టుకు ఎవరు కెప్టెన్?గా వ్యవహరించనున్నారో క్లారిటీ వచ్చేసింది. అయితే మోస్ట్? సక్సెస్?ఫుల్ ముంబయి ఇండియన్స్? జట్టు కెప్టెన్సీలో మాత్రం మార్పు జరిగే ఛాన్స్ ఉంది! ఎందుకంటే? ఈ ఎడిషన్?లో ముంబయి మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్?తో తమ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్?కు చెన్నై చెపాక్ స్టేడియం వేదిక కానుంది. అయితే ఈ మ్యాచ్?లో ముంబయి జట్టుకు రెగ్యులర్ సారథి హార్దిక్ పాండ్య కాకుండా స్టార్ ప్లేయర్? సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్?గా వ్యవహరించే ఛాన్స్ ఉంది. ఆ మ్యాచ్?కు పాండ్య దూరం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2024 ఎడిషన్?లో ముంబయి మూడుసార్లు స్లో ఓవర్ రేట్?కు గురైంది. ఐపీఎల్




నిబంధనల ప్రకారం సింగిల్ సీజన్?లో ఓ జట్టు మూడు లేదా అంతకంటే ఎక్కువ సార్లు స్లో ఓవర్ రేట్?కు గురైతే, ఆ టీమ్ కెప్టెన్?కు రూ. 30 లక్షల జరిమానా, ఒక మ్యాచ్? నిషేధం పడుతుంది. ఈ క్రమంలో గత సీజన్? లీగ్ దశలోనే హార్దిక్ సస్పెన్షన్?కు గురయ్యాడు. అయితే ఆ సీజన్?లో ముంబయి క్వాలిఫైయర్?కు అర్హత సాధించకపోవడం వల్ల, హార్దిక్?పై సస్పెన్షన్ కొనసాగుతూ వచ్చింది. ఇలా ఐపీఎల్? నిబంధనలతో పాండ్యకు షాక్ తగిలినట్లైంది! దీంతో తాజా ఎడిషన్?లో తొలి మ్యాచ్?కు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక వైస్?కెప్టెన్ జస్ప్రీత్ బుమ్రా కూడా గాయం కారణంగా తొలి రౌండ్ మ్యాచ్?లకు దూరం కానున్నాడు. దీంతో పాండ్య, బుమ్రా గైర్హాజరీలో సూర్య కెప్టెన్?గా జట్టును నడిపించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు జట్టులో మోస్ట్ సక్సెస్?ఫుల్ కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నప్పటికీ, అకడు సారథ్యం బాధ్యతలు తీసుకోకపోవచ్చు. అందుకే మేనేజ్?మెంట్? కూడా సూర్యకే తాత్కాలిక బాధ్యతలు అప్పగించే ఛాన్స్ ఉంది. ఇక మిగిలిన సీజన్? మొత్తానికి హార్దిక్ మళ్లీ కెప్టెన్?గా వ్యవహరిస్తాడు. ముంబయి జట్టు ఐపీఎల్ 2025 : రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్య, తిలక్ వర్మ, ట్రెంట్ బౌల్ట్, నమన్ ధీర్, రాబిన్ మింజ్, కరణ్ శర్మ, దీపక్ చాహర్, ర్యాన్ రికెల్టన్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రీస్ టోప్లీ, శ్రీజిత్, రాజ్ అంగద్ బావా, బెవాన్ జాకబ్స్, వెంకట పెన్మెట్సా, అర్జున్ తెండూల్కర్, లిజాడ్ విలియమ్స్, వింగేష్ పుత్తూరు, ముజీబ్ అర్ రహ్మాన్

# స్పోర్ట్స్

## నితీశ్ కుమార్ రెడ్డి ఫుల్ ఫిట్.. సన్‌రైజర్స్‌తో కలవనున్న ఆల్‌రౌండర్



**హైదరాబాద్, మార్చి మార్చి 15(నీలగిరి ఎక్స్ ప్రెస్)** ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి . ఫిట్‌నెస్ పరీక్షలో క్లియర్ అయినట్లు తెలుస్తోంది. వెన్ను నొప్పితో బాధపడుతున్న నితీశ్.. ఫుల్ ఫిట్ అయినట్లు ఓ రిపోర్టు ద్వారా వెల్లడైంది. అయితే త్వరలోనే అతను హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టుతో కలవనున్నట్లు కూడా వార్తలు అందుతున్నాయి. క్రికెటర్ నితీశ్ ఇటీవల జరిగిన ఆస్ట్రేలియా టెస్టు సిరీస్‌లో అద్భుతంగా రాణించిన విషయం తెలిసిందే. అయితే ఇంగ్లండ్‌తో టీ20 సిరీస్ సమయంలో అతను గాయానికి గురయ్యాడు. ఫిట్‌నెస్‌కు చెందిన అన్ని రొటీన్ పరీక్షలను నితీశ్ రెడ్డి క్లియర్ చేసినట్లు తెలుస్తోంది. యో-యో టెస్టులో కూడా అతను పాసైనట్లు రిపోర్టు ఉంది. బెంగుళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో నితీశ్ .. కోలుకుంటున్నాడు. ఫిజియో అతనికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిసింది. ఇంగ్లండ్‌తో తొలి టీ20 మ్యాచ్‌లో ఆడినా.. దాంట్లో అతను బౌలింగ్ కానీ, బ్యాటింగ్ కానీ చేయలేదు. ఐపీఎల్‌లో హైదరాబాద్ సన్‌రైజర్స్ జట్టు .. నితీశ్ రెడ్డిని 6 కోట్లకు ఖరీదు చేసింది. గత సీజన్‌లో అతను 13 మ్యాచుల్లో 303 రన్స్ చేశాడు. అతని స్ట్రయిక్ రేట్ 143గా ఉంది. ఆస్ట్రేలియా సిరీస్‌లో అతను తన బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. మెల్‌బోర్న్ టెస్టులో విరోచితంగా 114 రన్స్ చేశాడు. సన్‌రైజర్స్ జట్టు తన తొలి మ్యాచ్‌ను మార్చి 23వ తేదీన రాజస్థాన్ రాయల్స్‌తో హైదరాబాద్‌లో ఆడనున్నది